Toppersnotes®
Unleash the topper in you

# APPSC

## Group - I

Andhra Pradesh Public Service Commission

Volume - 2

భారతీయ చరిత్ర (Indian History)

SIERRA INNOVATIONS

# സൂചിക


| S.N. | Content | P.N. |
|---|---|---|
| | **భారతదేశ చరిత్ర (History of India)** | |
| | **I. ప్రాచీన భారతదేశ చరిత్ర** | |
| 1. | చరిత్ర - పరిచయం | 1 |
| 2. | సింధు నాగరికత | 6 |
| 3. | వేద నాగరికత | 15 |
| 4. | జైనమతం | 30 |
| 5. | బౌద్ధం | 33 |
| 6. | మహాజనపదాలు - మగధ సామ్రాజ్యం | 38 |
| 7. | పర్షియస్ మరియు అలెగ్జాండర్ దండయాత్రలు | 41 |
| 8. | మౌర్యులు | 43 |
| 9. | మౌర్యులు అనంతర యుగం | 50 |
| 10. | గుప్తులు | 55 |
| 11. | గుప్తుల అనంతర యుగం | 61 |
| 12. | పుష్యభూతి రాజ్యాలు | 62 |
| 13. | ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |
| | **II. మధ్యయుగ భారతదేశ చరిత్ర** | |
| 14. | రాష్ట్ర కూటులు | 65 |
| 15. | చోళులు | 66 |
| 16. | భారతదేశ పై ముస్లింల దండయాత్రలు | 68 |
| 17. | ఢిల్లీ సుల్తాన్ లు | 71 |
| 18. | విజయనగర సామ్రాజ్యం | 78 |
| 19. | బహుమనీ సామ్రాజ్యం | 83 |
| 20. | మొగల్ సామ్రాజ్యం | 85 |
| 21. | కడపటి మొగలులు | 93 |

| | | |
|---|---|---|
| 22. | మరాఠాలు | 97 |
| 23. | భక్తి సూఫీ ఉద్యమాలు | 99 |
| 24. | ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |
| | **III. ఆధునిక భారతదేశ చరిత్ర** | |
| 25. | ఐరోపా వర్తకుల రాక | 104 |
| 26. | భారతదేశ ఆక్రమణలు | 108 |
| 27. | బ్రిటీష్ పరిపాలన విధానాలు | 113 |
| 28. | సిపాయిల తిరుగుబాటు - 1857 | 117 |
| 29. | రైతు ఉద్యమాలు | 120 |
| 30. | కార్మిక ఉద్యమాలు | 123 |
| 31. | పత్రికలు | 124 |
| 32. | ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన ఇతర తిరుగుబాట్లు | 126 |
| 33. | సామాజిక మత సంస్కరణ ఉద్యమాలు | 128 |
| 34. | జాతీయ ఉద్యమము | 132 |
| 35. | స్వదేశీ ఉద్యమము (1905-08) | 136 |
| 36. | గాంధీయుగం | 139 |
| 37. | సహాయ నిరాకరణోద్యమము | 141 |
| 38. | శాసనోల్లంఘన ఉద్యమం | 144 |
| 39. | క్విట్ ఇండియా ఉద్యమం | 148 |
| 40. | క్యాబినెట్ మిషన్ ప్లాన్ | 152 |
| 41. | భారత స్వాతంత్య బిల్లు | 154 |
| 42. | భారతదేశ ఏకీకరణ | 155 |
| 43. | ముఖ్య సంఘటనలు | 157 |
| 44. | స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర | 159 |
| 45. | ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |

# 1 CHAPTER

# చరిత్ర- పరిచయం

- ★ ఆంగ్లభాషలోని హిస్టరీ అనే పదం గ్రీకు భాషలోని ఇస్తోరియా అనే పదం నుంచి ఉద్భవించింది.
- ★ గ్రీకు భాషలో ఇస్తోరియా అంటే వెదకడం, పరిశోధన, పరిశీలన అని అర్థం.
- ★ ఇస్తోరియా అనే పదమే ఇండో-యూరోపియన్ భాషల్లోకి హిస్టోరియాగా మార్పు చెంది ప్రస్తుతం హిస్టరీ అనే పదం వాడుకలో ఉంది.
- ★ చరిత్ర అనే పదం చర్ అనే సంస్కృత పదం నుంచి ఉద్భవించింది.
- ★ చర్ అనగా నడత/నడవడిక అని అర్థం.

**మానవ జీవన పరిణామ క్రమం**

- ★ భూమి మీద ఆవిర్భవించిన జీవరాశుల క్రమం : 1. ప్లాజిలెటా,2. వృక్షాలు,3. జంతువులు,4. మానవులు
- ★ ప్రపంచంలోని మొట్టమొదట మానవుడు దక్షిణాఫ్రికాలో జన్మించాడు.
- ★ భారతదేశంలో తొలి మానవుడు కాశ్మీర్ లోని శివాలిక్ కొండ ప్రాంత భాగమైన ముల్షాయిబాగ్ లో జన్మించాడు.
- ★ ఆదిమ మానవుని మొదటి రూపం - ప్రైమేట్ (మొత్తం కోతిరూపంలో ఉండి అప్పుడప్పుడే మానవుని లక్షణాలు రావడం)

**మానవ జీవన పరిణామ దశలు**

| | |
|---|---|
| 1. డ్రయోపిథికస్ | మొదటి ప్రాచీన మానవుడు. |
| 2. ఆస్ట్రోపిథికస్ | దక్షిణాఫ్రికాలో జన్మించాడు. |
| 3. హెూమో హెబిలస్ | మొదటి వేటగాడు. అందుకే వారిని హ్యాండిమాన్ అన్నారు. |
| 4. హెూమో ఎరక్టస్ | ద్విపాదగమనం చేసిన మొదటి మానవుడు. |
| 5. హెూమోసెపియన్స్ | ఆధునిక మానవునికి సమీప పూర్వికులు, వీరినే కోమ్రాగ్నన్ మానవులు అంటారు. |

**వివిధ దేశాల లో జన్మించిన మొట్టమొదటి మానవులు**

1. జర్మనీ - నియాండర్తల్ నరుడు
2. ఫ్రాన్స్ - క్రోమాగ్నన్ మానవుడు
3. చైనా - పెకింగ్ మానవుడు
4. ఇండోనేషియా - పిథికానియోకంత్రపస్
5. ఇండియా – రామాపిథికస్

- ★ లిపిలేని కాలాన్ని పూర్వ చారిత్రక యుగం అంటారు.
- ★ లిపి ఉండి చదవడానికి వీలయ్యే కాలాన్ని చారిత్రక యుగం అంటారు.
- ★ లిపి ఉండి చదవడానికి వీలు కాని యుగాన్ని సంధికాల చారిత్రక యుగం అంటారు. ఈ యుగానికి ముఖ్య ఉదాహరణ సింధు నాగరికత. ఎందుకంటే వీరి లిపి సర్పలేఖనం . దీన్ని ఇంత వరకు ఎవరూ చదవలేదు.

**శిలాయుగాన్ని మూడు భాగాలుగా విభజించారు**

| | |
|---|---|
| 1. ప్రాచీన శిలాయుగం (పాలియోలిథిక్ పీరియడ్) | 300000-50,000 |
| 2. మధ్య శిలాయుగం (మెసో లిథిక్ పీరియడ్) | 50,000 25,000 |
| 3. నవీన శిలాయుగం (నియో లిథిక్ పీరియడ్) | 25,000-5,000 |

- ★ ప్రాచీన శిలాయుగానికి పాలియోలిథిక్ పీరియడ్ అని,
- ★ నవీన శిలాయుగానికి నియో లిథిక్ పీరియడ్ అని పేరు పెట్టింది - జాన్ ల్యూబెక్
- ★ మధ్య శిలాయుగానికి మెసో లిథిక్ పీరియడ్ అని పేరు పెట్టింది - జాక్వెస్-డి-మోర్గాన్

**ప్రాచీన శిలాయుగం (3,00,000-50,000)**

- ★ పాలియో అనగా ప్రాచీన అని, లిథిక్ అనగా శిల అని అర్థం.

★ లార్టెజ్ అనే శాస్త్రవేత్త ఈ యుగానికి మళ్లీ మూడు భాగాలుగా విభజించాడు.

a) పూర్వ ప్రాచీన శిలాయుగం (లోయర్ పాలియోలిథిక్ పీరియడ్)

b) మధ్య ప్రాచీన శిలాయుగం (మిడిల్ పాలియోలిథిక్ పీరియడ్)

c) ఉత్తర ప్రాచీన శిలాయుగం (అప్పర్ పాలియోలిథిక్ పీరియడ్)

**ప్రాచీన శిలాయుగ లక్షణాలు :**

★ ఈ యుగం మానవుడు నీగ్రిటో జాతికి చెందినవాడు.

★ ఈ యుగంలో మానవులు రక్త సంబంధీకులు, అందరూ కలిసి ఒక గుంపుగా ఏర్పడేవారు. ఈ గుంపునే కుదురు అంటారు.

★ ఈ యుగం మానవుడు ముఖ్య వృత్తి : ఆహర సేకరణ ,వేట

★ ఈ కాలం నాటి మానవుడి ఆహారం : పండ్లు,ఆకులు,దుప్పలు,పచ్చి మాంసం,వేళ్ళు

★ ఈ యుగం మానవుడు ప్లీస్టోసీన్ యుగంలో జన్మించాడు

★ ఈ యుగం మానవుని జీవితాన్ని డి.డి. కోశాంబి స్వర్ణయుగం అని పేర్కొన్నాడు.

★ ఎందుకంటే ఈ యుగంలో మానవునికి రేపటి గురించి ఆలోచన లేదు.

★ ఈ యుగం మానవుడు ఉపయోగించిన రాయి - క్వార్ట్ జైట్ (స్ఫటికశిల) దీనినే పెబుల్స్ అంటారు.

★ ఈ యుగంలో అభివృద్ధి చెందిన పరిశ్రమను పెబుల్స్ పరిశ్రమ అంటారు.

★ ప్రాచీన కాలంలో మానవుడు పరికరాలు తయారు చేసుకోవడానికి దాగలి పద్ధతిని ఉపయోగించాడు.

**పూర్వ ప్రాచీన శిలాయుగ పనిముట్లు**

1. గులకరాతి పనిముట్లు : చాపర్, చాపింగ్, 2. చేతి గొడ్డళ్లు : ద్విముఖాలు, బూషే, కూప్ - డి - ఐంగ్, 3. గండ్ర గొడ్డళ్లు : యు ఆకారం కలవి, వి - ఆకారం కలవి, 4. చక్రాలు, 5. గోకుడు రాళ్లు (స్క్రాపర్స్)

★ రాబర్ట్ బ్రూస్ ఫుట్ చేతి గొడ్డళ్ళ పరిశ్రమను కనుగొనబడిన ప్రదేశం - కర్తలయార్లోని అత్తిరాంపక్కం, వడమధురై (తమిళనాడు)

**ఉత్తర ప్రాచీన శిలాయుగ పనిముట్లు:**

1. బ్లేడ్లు : సన్నని అంచుగలవి,మొద్దు అంచుగలవి, 2. చిరుకత్తులు, 3. ఉలి అంచు మొనలు, 4. బాణపు మొనలు

★ ప్రాచీన శిలాయుగపు ప్రాంతాల్లో కనుగొనబడిన ప్రసిద్ధ గుహక్షేత్రం గల ప్రదేశం - బింబెట్కా

★ హైమన్ లెవి తన సోషల్ థింకింగ్ అనే గ్రంథంలో ఇలా రాశాడు. మొత్తం చరిత్రను ఒక గంట సినిమాతీస్తే అందులో 59 నిమిషాలు ప్రాచీన శిలాయుగం గురించి, అక్కడ నుంచి పారిశ్రామిక విప్లవం వరకు 59 సెకనులు, అనంతరం జరిగిన పరిణామాలు 1 సెకను పడుతుందని పేర్కొన్నాడు.

**మధ్య శిలాయుగం (మెసో లిథిక్ పిరియడ్) - 50,000-25,000**

★ ప్రాచీన శిలాయుగం, నవీన శిలాయుగం మధ్యగల కాలాన్ని మధ్యశిలాయుగం అంటారు.

★ 1956లో హెచ్.డి. సంకాలియా మహారాష్ట్రలోని ప్రవర నది ఒడ్డున నెవాసా అనే గ్రామం దగ్గర కొన్ని పరికరాలను కనుగొన్నాడు.

★ ఇవి అటు ప్రాచీన శిలాయుగానికి, ఇటు నవీన శిలాయుగానికి మధ్యలో వాడినట్లుగా కార్బన్ డేటింగ్ ఫలితాలు నిరూపించాయి. దీంతో భారతదేశంలో మధ్య శిలాయుగం కూడా ఉందని చరిత్రకారులు నిర్ధారణకు వచ్చారు.

**మధ్య శిలాయుగ లక్షణాలు :**

★ ఈ యుగం మానవుడు హేమాటిక్ జాతికి చెందినవాడు.

★ గుహలలో ఎక్కువగా ఉండేవాడు.

★ ఈ యుగంలో మానవుని పరికరాలలో చాలా మార్పు వచ్చింది. ఈ యుగంలో తమ పరికరాలను అతి సూక్ష్మంగా తయారుచేసేవారు. అందువలనే ఈ యుగాన్ని సూక్ష్మ రాతియుగం అంటారు.

★ ముఖ్యవృత్తి - వేట విల్లుని ఆవిష్కరించాడు.

★ కుక్కని పెంపుడు జంతువుగా చేసుకున్నాడు.

★ ఈ కాలంలో పెచ్చుల పరిశ్రమ ముఖ్యమైంది. ఈ పరిశ్రమలో ముఖ్యమైనవి. బ్లేడ్లు, బరమాలు (రంధ్రాలు పెట్టేవి).

★ మానవ జీవిత విన్యాసంలో విల్లు ఆవిష్కరణ అసాధారణమైనది - గోర్డాన్ చైల్డ్

★ విత్తనాల సేకరణ అనేది ఈ యుగంలోనే ప్రారంభమైనది.

★ వీరి ఆహారం - చేప మాంసం

★ నిప్పును కనుగొనడం ఈ యుగంలోనే జరిగింది.

★ ఈ కాలంలో మృతదేహాలను ఖననం చేసేవారు.

★ ఈ యుగంలో చిత్రించిన జంతువుల బొమ్మలు : జింక,నక్క ,తాబేలు,కుందేలు

★ ఈ కాలంలో జంతువులకు ఎక్కువ ప్రాముఖ్యం ఉండటం వలన వీరు వాటి చిహ్నములను ఆరాధన చిహ్నముగా ఎంచుకున్నారు. వీటినే టాలిమ్స్ అనేవారు.

## నవీన శిలాయుగం (నియోలిథిక్ పిరియడ్)- 25,000-5,000

★ వాట్ హ్యాపెన్డ్ ఇన్ హిస్టరీ అనే గ్రంథంలో గోర్డాన్ చైల్డ్ నవీన శిలాయుగ విప్లవం అని పేర్కొన్నాడు.

★ కాశ్మీర్ లోని జీలం నది పరివాహక ప్రాంతంలోని బూర్జహాం వద్ద తొలిసారిగా ఈ సాంప్రదాయ ఆధారాలను కనుగొనడం జరిగింది.

★ ఈ యుగంలో మానవుడు తన మేధోశక్తిని పెంచుకొని ఆహార సేకరణ దశ నుండి ఆహార ఉత్పత్తి దశకు చేరుకున్నాడు.

### నవీన శిలాయుగ లక్షణాలు :

★ ఈ యుగపు మానవుడు ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెందినవాడు.

★ ఈ యుగంలో మానవుడు సాధించిన విజయాలు : 1. వ్యవసాయం నేర్చుకోవడం 2. పశువులను పెంచడం,3. కుమ్మరి సారెను కనుగొనడం,4. రాతి విగ్రహాల తయారీ

★ ఈ యుగంలో పండించిన పంటలు : రాగులు,ఉలవలు

★ ఈ యుగంలో పరికరాల తయారీకి ఉపయోగించిన రాళ్ళు : చెర్డ్ , బసాల్ట్

★ ఈ యుగంలో బండి చక్రాన్ని కనుగొని బండ్లను తయారుచేసుకున్నారు.

★ వ్యవసాయం చేయడానికి పశువులు అవసరం అయినాయి. కనుక పశుపోషణ చేపట్టారు.

★ జంతువుల మచ్చిక (కుక్క, ఐబెక్స్), సమాజం శాంతియుత సహజీవనం చేపట్టారు.

★ పరిపాలనా వ్యవస్థ, నునుపైన పరికరాల తయారీని నేర్చుకున్నారు.

★ సంఘ జీవనం, శ్రమ జీవనం, వృత్తులు ఏర్పడ్డాయి, వస్తు మార్పిడి మొదలైంది.

★ మాతృ దేవతారాధన మొదలైంది.

★ కుండలపై చిత్రాలు వేయడం ప్రారంభించారు.

★ శిశువులు, పెంపుడు జంతువులు మరణిస్తే వారు తమ ఇళ్ళలోనే ఖననం చేసేవారు.

★ వీరు ఇండ్లను బంకమట్టితోనూ, పచ్చి ఇటుకలతోనూ నిర్మించుకున్నారు.

★ నవీన శిలాయుగం తొలిసారిగా బళ్ళారి జిల్లా రాయచూర్ దగ్గర ప్రారంభమైనదని శాస్త్రవేత్తలు గుర్తించారు.

★ ఒక్క భారతదేశంలోనే గాక ఆగ్నేయాసియా మొత్తంలో కూడా ఈ ప్రాంతమే జన్మస్థానం అని చరిత్రకారులు గుర్తించారు.

★ కుమ్మరి చక్రం అభివృద్ధికి చిహ్నం గోర్డాన్ చైల్డ్

★ ఈ యుగంలో లభించిన చిత్రలేఖనాలు (చిత్రాలు): విల్లంభులు ధరించిన మనిషి చిత్రం ,కుక్క ,జింక

### ప్రాచీన సమాజంలో 5 మహా యజ్ఞాలు ఉన్నాయి

1. బ్రహ్మ యజ్ఞం : వేదాల పఠనం ద్వారా బ్రహ్మను ఆరాధించడం
2. పితృ యజ్ఞం : జలంతో పూర్వీకులను ఆరాధించడం
3. దేవ యజ్ఞం : అగ్నిగుండంలో నెయ్యి వేసి దేవతలను ఆరాధించడం
4. భూత యజ్ఞం : జంతువులకు, పక్షులకు ధాన్యం వేయడం ద్వారా సర్వజీవులను ఆరాధించడం
5. పురుష యజ్ఞం : పురుషులను ఆరాధించడం

★ మానవుడు ఉపయోగించిన మొదటి లోహం - రాగి

Unleash the topper in you

**లోహ యుగపు లక్షణాలు :**

1. నదీ తీర ప్రాంతాలలో గ్రామీణ జనపదాలు ఏర్పడ్డాయి.
2. రాగిని శుద్ధి చేసి వాడటం నేర్చుకున్నారు.
3. రాతి పరికరాలు కూడా కొనసాగాయి.

**ఆర్కియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా :**

★ 1861 అలెగ్జాండర్ కన్నింగ్ హెూం ఆధ్వర్యంలో స్థాపించబడినది.

★ ఈ సంస్థ భారతదేశ సాంస్కృతిక శాఖ మంత్రి ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

★ ఈ సంస్థ స్థాపన కాలం నాటి గవర్నర్ జనరల్ - లార్డ్ కానింగ్

★ 1901లో లార్డ్ కర్జన్ హయాంలో దీనిని పునరుద్ధరించడం జరిగింది.

★ భారత ఆర్కియాలజీ పితామహుడు - అలెగ్జాండర్ కన్నింగ్ హోం

**ప్రాచీన శిలాయుగ ప్రాంతాలు**

| ప్రాంతము | ప్రదేశం | కనుగొన్న వ్యక్తి | ప్రత్యేకతలు |
|---|---|---|---|
| పాకిస్థాన్ | సోహన్ లోయ | డి. టెరా, పాటర్సన్ | ఈ ప్రాంతంలో రాతి గొడ్డళ్లు, గోకుడురాళ్లు, గులక రాళ్లు. |
| రాజస్థాన్ | దిద్వానా, చిత్తోడ్ ఘర్ | వి.ఎన్.మిశ్రా | చేతి గొడ్డళ్లు, కొన్ని పెబుల్స్ దొరికాయి. |
| కాశ్మీర్ | ముల్హాయిబాగ్ | హెచ్.డి. సంకాలియా | మొదట మానవుని అవశేషాలు లభించాయి. |
| నర్మదానది | అదాంఘర్ | జె.వి.జోషి | నర్మదానది ప్రాంతం మానవుడు, నిప్పుకోడి గుడ్డుకు సంబంధించిన ఆనవాళ్లు రెండురా లభించాయి. |
| నర్మదానది | బింబెట్కా | వి.ఎస్. ఒకాన్కర్ వి.ఎస్.మిశ్రా | 700 గుహలు, 5000 అవశేషాలు లభించాయి. |
| మధ్యప్రదేశ్ | బేలాన్ నదిలోయ | ఎ.సి. కార్లయిల్ | ఈ ప్రాంతంలో ఖడ్గమృగం, అడవి పంది, అడవి కోళ్ల ఆనవాళ్లు లభించాయి. |
| కర్ణాటక | కర్ణాటక | శేషాద్రి, పద్దయ్య | -- |
| ఆంధ్ర | -- | -- | ఆంధ్రలోని దాదాపు అన్ని జిల్లాల్లో ప్రాచీన శిలాయుగపు అవశేషాలు లభించాయి. |

**మధ్య శిలాయుగ ప్రాంతాలు**

| ప్రాంతము | ప్రదేశం | కనుగొన్న వ్యక్తి | ప్రత్యేకతలు |
|---|---|---|---|
| మధ్య ప్రదేశ్ | ఆదంఘర్ | హెచ్.డి. సంకాలియా | పశుపోషణ ఆనవాళ్లు లభించాయి. నల్లరేగడి మట్టితో చేసిన వస్తువుల పరిశ్రమ బయటపడింది. |
| ఉత్తర ప్రదేశ్ | సరాయినహార్ | రాయ్ | 16 సమాధులు బయటపడ్డాయి మొదటి ఇండ్ల నిర్మాణం బయటపడింది. |
| మధ్య ప్రదేశ్ | బింబెట్కా | వి.ఎస్.ఒకాన్కర్, వి.ఎస్. మిశ్రా | పెయింటింగ్స్ కనబడ్డాయి (బింబెట్కా ప్రాంతాన్ని) ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది. |
| రాజస్థాన్ | బొగార్ | వి.ఎస్. మిశ్రా | ప్రపంచంలోనే అతి పెద్ద వస్తు సముదాయం లభించింది. |
| మహారాష్ట్ర | నెవాసా | హెచ్.డి. సంకాలియా | ప్రత్తికి సంబంధించిన ఆధారాలు లభించాయి. |
| ఒరిస్సా | దామోదర్ లోయ | బి.బి.లాల్ | -- |

**నవీన శిలాయుగ ప్రాంతాలు**

| ప్రాంతము | ప్రదేశం | కనుగొన్న వ్యక్తి | ప్రత్యేకతలు |
|---|---|---|---|
| బీహార్ | చిరండ్ | - | భారతదేశంలో ఇనుప ఆయుధాలు దొరికాయి. |
| ఆంధ్ర | హైదరాబాద్ | - | చితాభస్మ పాత్రలు |
| ఉత్తర ప్రదేశ్ | మెహర్ ఘర్ | - | మొట్టమొదటి బార్లీ పంట పండిన ప్రదేశం రాగిని మొదటిసారిగా కనుగొన్నారు. |
| కర్ణాటక | సంగనకల్లు | - | కుండల తయారీ, నునుపు పరికరాలు బయటపడ్డాయి. |
| కాశ్మీర్ | బూర్జహోం | - | మనిషికి సంబంధించి మట్టితో కట్టిన మొదటి గృహం బయటపడింది. సమాధులలో మనిషితో పాటు కుక్కను కూడా పాతి పెట్టారు. |

**ముఖ్యమైన పదాలు**

| | |
|---|---|
| 1. ప్రోటో హిస్టారిక్ యుగం | లిపి ఉండి మనం చదవడానికి వీలు గాని యుగం |
| 2. బ్రహ్మలిపి | ఎడమ నుండి కుడికి రాసే లిపి |
| 3. ఖరోష్టి లిపి | కుడి నుంచి ఎడమకు రాసే లిపి |
| 4. క్రోనాలజీ | చారిత్రక వరుస క్రమాల అధ్యయనం |
| 5. ఆర్కియాలజీ | పురాతత్వ శాస్త్ర అధ్యయనం<br>పురాతత్వ శాస్త్ర పితామహుడు - అలెగ్జాండర్ కన్నింగ్ హోం |
| 6. ఫిలాలజీ | భాషా అధ్యయన శాస్త్రం |
| 7. ఎపిగ్రఫీ | శాసనాల అధ్యయనం |
| 8. లెక్సికోగ్రఫీ | డిక్షనరీల అధ్యయనం |
| 9. పాలియోగ్రఫీ | ప్రాచీనకాలం నాటి పత్రాలను, రాతలను అధ్యయనం చేయడం |
| 10. న్యూమిస్ మ్యాటిక్స్ | నాణేములను అధ్యయనం చేయు శాస్త్రం |
| 11. ఇండాలజీ | భారతదేశ చరిత్ర, సంస్కృతుల సమ్మేళనం<br>భారతదేశ ఇండాలజీ పితామహుడు - సర్ విలియమ్ జోన్స్ |
| 12. కైఫియత్ | స్థానిక రాజవంశాల వారి చరిత్రలు |

★ ప్రపంచ చరిత్ర పిత - హెరిడోటస్

★ భారతదేశ చరిత్ర పిత - కల్హణుడు

★ సుందరంగా వ్రాయుట - కాలిగ్రఫీ

★ నాణేలపై గల బొమ్మలు / గుర్తుల అధ్యయనం - సిగిలోగ్రఫీ

★ పురాణాల ఆధారంగా చరిత్ర అధ్యయనం చేసినది - పారిట్జర్

★ 'లిపిపుట్టుక మానవ నాగరికతకు చిహ్నం' అన్నది - గార్డన్ చైల్డ్

★ వర్గపోరాటపు రికార్డే చరిత్ర' అన్నది - కారల్ మార్క్స్

★ 'గతానికి వర్తమానానికి జరిగే అనంతమైన సంభాషణే చరిత్ర' - ఇ.హెచ్.కార్

★ 'చరిత్ర ఒక మాయ' అన్నది–నెపోలియన్ బోనపార్టే

★ అశోకుని శిలా శాసనాలను చదివింది - జేమ్స్ ప్రిన్సెస్

★ వేదాలను ఆంగ్లంలోకి అనువదించింది - మాక్స్ ముల్లర్

★ భగవద్గీతను ఆంగ్లంలోకి అనువదించింది - సర్ విల్కిన్స్

# 2 CHAPTER సింధు నాగరికత

**సింధు నాగరికత కాలం**

★ అధిక మంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం క్రీ.పూ 2500- క్రీ.పూ 1700 వరకు
★ రేడియోధార్మిక పరిగణన ప్రకారం క్రీ.పూ. 2300 - క్రీ.పూ 1750 వరకు
★ రోమిలా థాపర్ ప్రకారం క్రీ.పూ. 3500 - క్రీ.పూ 1750 వరకు
★ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా ప్రకారం క్రీ.పూ. 2750 - క్రీ.పూ 1500 వరకు
★ సింధు నాగరికత యుగం - కంచు యుగం
★ ఇక్కడ తవ్వకాలు జరిపిన వ్యక్తి - కన్నింగ్
★ నాగరికతకు పేరు పెట్టిన మొదటి వ్యక్తి - సర్ జాన్ మార్షల్
★ ప్రధాన దేవత - అమ్మ తల్లి
★ పూజించే వృక్షం - రావి/ అశ్వత్థ వృక్షం
★ పూజించే పక్షి - పావురం
★ పూజించే జంతువు - మూపురం కలిగిన ఎద్దు
★ ఉపయోగించే రాయి - స్టియటైట్
★ వీరు వినియోగించిన లోహం - కంచు/రాగి/బంగారం/వెండి మొ॥వి.
★ లిపి - బొమ్మల లిపి / చిత్రలిపి/నాగవల్లి కళ లిపి/వృషభాగలిపి
★ తెలియని లోహం - ఇనుము
★ తెలియని పంట - చెరకు
★ తెలియని జంతువు - గుర్రం
★ ఆరాధించే చిహ్నం - స్వస్తిక్ గుర్తు
★ నది దేవత వాహనం - మొసలి
★ ప్రపంచంలో మొదటగా పత్తిని పండించినవారు - సింధూ ప్రజలు
★ సింధు ప్రజల ప్రధాన ప్రయాణ సాధనం - ఎక్కా బండ్లు (ఎడ్ల బండి)
★ ప్రపంచంలో మొట్టమొదటి నాగరికత మెసపటోమియా) (ఇరాక్) నాగరికత
★ ప్రపంచంలో మూడవ నాగరికత మరియు దక్షిణాసియాలో మొదటి నాగరికత - సింధు నాగరికత
★ సింధు నాగరికతలో మొదటిసారిగా వెలుగులోకి వచ్చిన నగరం - హరప్పా (1921)
★ 1920-21లో హరప్పాలో త్రవ్వకాలు జరిపినది - దయారాం సహానీ, యం.యస్.వాట్స్
★ 1922లో మొహంజోదారో పట్టణాన్ని కనుగొన్న తరువాత అప్పటి భారత పురావస్తు పరిశోధనా విభాగం డైరెక్టర్ జనరల్ సర్ జాన్ మార్షల్ దీనిని సింధు నాగరికతగా అభివర్ణించారు.

**సింధూ నాగరికతకు ఇతర పేర్లు**

★ మూల భారతీయ నాగరికత - కె.యన్.ధీక్షిత్
★ హరప్పా నాగరికత - సర్జాన్ మార్షల్
★ (హెచ్.డి.సంకాలియా) (వీరికి లిపి అర్ధంకానందున సంధియుగంగా పిలిచారు)
★ పట్టణ నాగరికత - పట్టణాలలో నివసించడం వలన
★ కాంస్యయుగపు నాగరికత - కాంస్యం అధికంగా వాడుట వలన
★ భారతదేశపు మూలనాగరికత - దేశంలో మొదటి నాగరికత అవడం వలన
★ అక్షరాస్యత నాగరికత - లిపి ఉండడం వలన
★ తామ్ర శిలాయుగం - కాంస్యం, రాళ్ళు వాడకంలో ఉండడం వలన
★ మొట్టమొదట లోహాల వాడకం, లిపి రాతకు సంబంధించిన తొలి భారతీయ నాగరికత సింధు నాగరికత.
★ ప్రపంచంలోనే మొట్టమొదటి అభివృద్ధి చెందిన పట్టణ నాగరికత - సింధు నాగరికత

★ ఇది సువిశాలమైన భూభాగంలో ఏర్పడింది.

★ సింధు నాగరికత కంచు యుగానికి చెందినది.

★ చరిత్ర పూర్వ యుగానికి సంబంధించిన తామ్ర శిలా సంస్కృతికి చెందిన నాగరికత హరప్పా మట్టిదిబ్బలలో బయలు పడినది కావున దీనిని హరప్పా నాగరికత అంటారు.

★ మొదటిసారి హరప్పా మట్టిదిబ్బను ప్రస్తావించిన ఈస్ట్ ఇండియా కంపనీ ఉద్యోగి ( సి.మాసన్

★ ఋగ్వేదంలోని ఆరవ మండలంలో హరప్పా నాగరికత 'హరిపియం" అనే పేరుతో ప్రస్తావించబడింది

**దీని సమకాలీనమైన నాగరికతలు:**

**1. మెసపటోమియా నాగరికత –ఇరాక్**

★ టైగ్రిస్, యుఫ్రటీస్ నదుల మధ్య వెలసిన నాగరికత

**2. ఈజిప్ట నాగరికత – ఆఫ్రికా**

★ నైలు నది పరివాహక ప్రాంతంలో వెలసిన నాగరికత

**3. చైనా నాగరికత – చైనా**

★ హోయాంగ్ హో నదీప్రాంతంలో వెలసిన నాగరికత. దీనినే మంచు నాగరికత అంటారు.

★ ఇది మధ్యదరా సముద్రంలో గ్రీసు సమీపాన వెలిసింది.

★ ఇది సింధు నాగరికతతో పాటుగా కొంతవరకు పట్టణీకరణ కలిగిన నాగరికత

★ సింధు ప్రజలు సుమేరియా ప్రజలతో వ్యాపార సంబంధాలు కొనసాగించారు.

★ భారత పురావస్తు శాఖ (ఎ.యస్.ఐ) స్థాపన - క్రీ.శ1861

★ ఈ కాలం నాటి గవర్నర్ జనరల్ - లార్డ్ కానింగ్

★ భారత పురావస్తు శాఖ (ఎ.యస్.ఐ) మొదటి డైరెక్టర్ జనరల్ - అలెగ్జాండర్ కన్నింగ్ హామ్

★ సింధు నాగరికతపై త్రవ్వకాలు జరిపిన మొదటి వ్యక్తి - కన్నింగ్ హామ్

★ సింధు నాగరికత త్రవ్వకాలకు నాయకత్వం వహించినది - సర్ జాన్ మార్షల్

★ సింధు నాగరికతకు ఆ పేరు పెట్టినవాడు - సర్ జాన్ మార్షల్

★ సర్ జాన్ మార్షల్కు సహకరించిన పురావస్తు శాస్త్రవేత్త - యం.యస్ వాట్స్

★ సింధు నాగరికత - సింధు హద్దులు :

★ ఉత్తరం : మాండ (జమ్మూ జిల్లా, జమ్మూ & కాశ్మీర్)

★ దక్షిణం : మాళ్వాన్ (సూరత్ జిల్లా, గుజరాత్)

★ పశ్చిమం : సూత్కాజెన్ - డోర్ (మార్కన్ తీరం, పాకిస్తాన్)

★ తూర్పు : ఆలంఘిర్పూర్ (సహరాన్ పూర్ జిల్లా, యు.పి) తూర్పు, పడమరలు 1900 కి.మీ, ఉత్తర దక్షిణాలు 1100 కి.మీ.

★ సింధు నాగరికత మొత్తం విస్తీర్ణం 84,000 చదరపు మైళ్లు

**పట్టణ ప్రణాళిక:**

★ నగరం దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది.

★ దీనిని నాలుగు సమభాగాలుగా విభజించారు.

★ వీరు గ్రిడ్ పద్ధతిలో నగర నిర్మాణాన్ని చేపట్టారు.

★ ప్రస్తుతం గ్రిడ్ విధానం గల నగరం చండీగఢ్.

★ ప్రధాన వీధులు ఉత్తర దక్షిణాలుగా, ఉపవీధులు తూర్పు పడమరలుగా నిర్మించారు (వంకరలు లేకుండా).

★ ఇంటి నిర్మాణాలలో రాయి, చెక్క కూడా వాడారు.

★ నాలుగు వీధులు కలుసుకున్న చోటును ఆక్స్ఫర్డ్ సర్కస్ అంటారు.

**ఇండ్ల నిర్మాణం:**

★ ఇండ్లు చతుస్శాల వాస్తు పద్ధతిలో (మాండువా పద్ధతి) నిర్మించారు.. ఈ పద్ధతిలో కట్టిన ఇండ్లకు నాలుగు వైపులా పొడవైన చావళ్లు నిర్మించి వీటికి మధ్యలో కప్పులేకుండా సూర్యరశ్మి పడేలా వదులుతారు.

★ కాల్చిన, ఎండబెట్టిన ఇటుకలతో నిర్మాణాలను కొనసాగించారు.

★ సాధారణంగా పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారు.

★ ప్రధాన ద్వారాలను కాని, కిటికీలను కాని ప్రధాన రహదారి వైపు ఉంచేవారు కాదు. (ధూళి కారణంగా)

★ మొహంజొదారలో కొన్ని ఇండ్లలో గదులు వేడిగా ఉండడానికి హమామ్ లు నిర్మించారు.

### భూగర్భ మురికినీటి పారుదల వ్యవస్థ

★ ప్రపంచంలో ఆధునిక మురుగు నీటి పారుదల సౌకర్యాన్ని ఏర్పాటు చేసినది- సింధు నాగరికతి ప్రజలు
★ మురుగు నీటి కాలువలలోని నీరు నగరంలోని ప్రధాన కాలువలోనికి ఆ తరువాత సింధు నదిలోకి ప్రవహించేది.
★ ఈ వ్యవస్థకు సంబంధించిన ఆధారాలు చెప్పుదారోలో లభ్యమైనాయి.
★ ఇక్కడ భూగర్భ నీటిపారుదల వ్యవస్థ అద్భుతమైనది. భూమి లోపల మురుగు నీటికాల్వలకు కాల్చిన ఇటుకలు వాడారు.
★ డ్రైనేజి వ్యవస్థ కలిగిన మరో నాగరికత - క్రీట్ నాగరికత

### రేవు పట్టణాలు

★ సుత్కాజెండార్ ప్రదేశం బెలుచిస్థాన్ రాష్ట్రం (పాకిస్థాన్): ఇది ద్రస్త్ నది తీరం ప్రక్కన కలదు. దీనిని 1927లో ఆర్ ఎల్ స్టెయిన్ కనుగొన్నాడు.
★ లోథాల్ ప్రదేశం కథియావార్ జిల్లా, గుజరాత్ రాష్ట్రం (ఇండియా): ఇది భోగావో నదీ తీరంలో కలదు. 1959లో యస్.ఆర్.రావు కనుగొన్నాడు. ప్రపంచంలోనే మొట్టమొదటి టైడల్ పోర్టు లోథాల్

### సింధూ నాగరికతలోని ముఖ్య నగరాలు:

### హరప్పా

★ ఈ ప్రాంతాన్ని కనుగొన్నవ్యక్తి- దయారాంసహాని (1921)
★ ప్రదేశం- హరప్పా (మౌంట్ గోమరి జిల్లా, పంజాబ్, పాకిస్తాన్) నది - రావి
★ ఋగ్వేదం లో హరప్పా నగరం గురించి హరియుసియ' వివరించబడింది.
★ ఈ నగరానికి గల పేర్లు : గ్రేట్ వే ఆఫ్ సిటీ సిటీ ఆఫ్ గ్రానరీస్
★ 1000 యజ్ఞాలు జరిగిన ప్రదేశం.
★ సింధునాగరికతకు హరప్పా నాగరికత అని నామకరణం చేసినది సర్ జాన్ మార్షల్
★ హుయాన్ త్సాంగ్ వర్ణించిన హొ-స నగరం హరప్పా అని అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ అభిప్రాయపడ్డాడు.
★ దుర్గం వెలుపలి భాగంలో ధాన్యాగారం కలదు..
★ 12 చిన్న ధాన్యాగారాలు (2 వరుసలలో) లభ్యమైనాయి.
★ ఈ ధాన్యాగారాలు ఈజిప్టు నాగరికతలోని "టెల్ అమర్నా విధానమును పోలి ఉంది.
★ ఆరు హోమ వేదికలు, కంచు అద్దాలు, ధాన్యం పేర్చే వేదికలు, రాగి కత్తి, శవ పేటిక, నీటి రిజర్వాయర్ H - ఆకారపు శ్మశానం.
★ శ్మశానవాటిక ఆర్-37 లో 52 అస్థిపంజరాలను పాతిపెట్టిన గుంటలు శవపేటికల్లో శవంతోపాటు పూడ్చి పెట్టిన అలంకార వస్తువులు, అద్దాలు.
★ కాల్చిన ఇటుకలతో కట్టిన గోడలు, స్త్రీల నివాస సముదాయాలు, కూలీల ఇండ్లు బయటపడినవి.
★ ఇక్కడ విదేశీయుడి శవాన్ని ఖననం చేసిన గుర్తులు లభ్యమయ్యాయి.
★ పాశ్చాత్యులు ఉపయోగించే మరుగుదొడ్లు ఇచ్చట లభ్యమైనాయి.
★ లోహాన్ని కరిగించే మూసలు, కాంస్యపు పనిముట్లు, లిపితో ముద్రించిన 891 ముద్రలు లభ్యమైనవి.
★ తలలేని పురుష విగ్రహం, నాట్యం చేసే బాలిక బొమ్మ బయటపడినవి.

### మొహంజదారో

★ ఈ ప్రాంతాన్ని కనుగొన్నవ్యక్తి ఆర్.డి. బెనర్జీ
★ ఈ ప్రాంతంలో త్రవ్వకాలు జరిపిన వ్యక్తులు:
★ సర్జాన్ మార్షల్ (1922-1930)
★ ఇ. జె. హెచ్. మక్కే (1927)
★ సర్ మార్టిమమ్ వీలర్ (1930)
★ ప్రదేశం : మొహంజదారో (ది మౌంట్ ఆఫ్ ది డెడ్) లర్ఖానా జిల్లా, సింధ్ రాష్ట్రం (పాకిస్తాన్)
★ నది : సింధు నదికి కుడివైపున గల నగరం
★ దీనిని నేడు పాకిస్థాన్ లో నికిలిస్థాన్ అనే పేరుతో వ్యవహరిస్తున్నారు.
★ సింధు నగరాలలో అతి పెద్ద నగరం మొహంజదారో

★ మొహంజదారో అనగా సింధీ భాషలో మృతుల దిబ్బ అని అర్థం
★ దుర్గం లోపలి భాగంలో మహాస్నానవాటిక, అతి పెద్ద ధాన్యాగారం బయటపడినవి.
★ కాల్చిన ఇటుకలతో నిర్మించిన 39×23×9 అడుగుల విస్తీర్ణం గల మహా స్నానవాటిక బయటపడింది.
★ నృత్యం చేస్తున్న కంచుతో తయారుచేసిన బొమ్మ (బాలిక బొమ్మ) లభ్యమైంది.
★ ఇచ్చట లభించిన ఇతర బొమ్మలు: కుక్క,పక్షులు,మూపురం లేని ఎద్దు,మూపురం ఉన్న ఎద్దు
★ ఇచ్చట 1398 ముద్రలు లభించినవి (అధిక ముద్రికలు బయటపడిన ప్రదేశం)
★ ఇచ్చట నేసిన ఎర్రటి గుడ్డ ముక్క లభించినది.
★ ఖరీదైన దుస్తులు దరించిన అర్ధనిమీలత నేత్రుడైన గడ్డపు మనిషి యొక్క స్టియటైట్ విగ్రహం లభించింది.
★ తూనిక రాళ్ళ పరిశ్రమకు సంబంధించిన ఆధారాలు లభ్యమైనవి.
★ ఇచ్చట అనేక స్థంబాలతో కూడిన అసెంబ్లీ హాలు నిర్మాణం బయటపడింది.
★ ఏడు సార్లు వరదలకు గురై, తిరిగి ఏడు సార్లు పునఃనిర్మితమైన పట్టణం.
★ మహాస్నాన వాటికను సర్ జాన్ మార్షల్ కనుగొన్నాడు.
★ దీనియొక్క పొడవు - 11.88 మీటర్లు
★ వెడల్పు - 7.01 మీటర్లు
★ లోతు- 2.43 మీటర్లు
★ ఈ స్నానవాటికకు ఉత్తర, దక్షిణ దిక్కులలో మెట్లు ఉన్నవి.
★ 6 నైఋతి భాగంలో ఉపయోగించిన నీరు బయటకు వెళ్ళుటకు ప్రత్యేకత
★ ఆ నీరు ఇంకిపోకుండా కాల్చిన ఇటుకలతో నిర్మాణం జరిపారు.

### చన్హుదారో

★ ఈ ప్రాంతాన్ని కనుగొన్నవ్యక్తి ఎన్.జి. మజుందార్ (1931)
★ ఇచట త్రవ్వకాలు జరిపినది ఈ.జె.హెచ్. మెక్కే
★ ప్రదేశం: చనుదారో, సింద్ రాష్ట్రం, పాకిస్థాన్
★ నది : సింధు ఎడమ వడ్డీ
★ మూడుసార్లు వరదలకు గురైన నగరం.
★ ఇది దుర్గం లేని ఏకైక నగరం. (కోట గోడలేని ఏకైక నగరం)
★ పూసల తయారికి ప్రసిద్ధి చెందిన నగరం - చనుదారో (పారిశ్రామిక పట్టణం)
★ ఇక్కడ ఇంక్ బాటిల్ను పోలిన మట్టి పాత్ర లభ్యమైంది.
★ చన్హుదారోను బొమ్మల కేంద్రంగా పిలుస్తారు.

### కాళీభంగన్

★ ఇక్కడి త్రవ్వకాలకు అనుమతి ఇచ్చినది - అమలానంద ఘోష్
★ ప్రదేశం : కాళీభంగన్ (గంగాపూర్ జిల్లా, రాజస్థాన్)
★ నది : ఘగ్గర్ (సరస్వతి)
★ కాళీభంగన్ అనగా నల్లగాజులు అని అర్థం.
★ ఇది గాజుల తయారీకి ప్రసిద్ధి చెందిన నగరం.
★ ఇక్కడ దుర్గంతో పాటు నగరం మొత్తానికి ప్రహరి గోడ కలదు.
★ ఇక్కడ యజ్ఞయాగాదులు నిర్వహించిన గుర్తులు లభ్యమైనాయి.
★ భూమిని దున్నిన ఆధారం (నాగలి గుర్తులు) లభించాయి. వీణ
★ ఇక్కడ తందూరి పొయ్యిలను కనుగొన్నారు.
★ నోట్ : ఇది భారతదేశంలో రొట్టెల తయారీకి 6000 సంవత్సరాల చరిత్ర ఉందని సూచిస్తుంది.
★ ఈ నగరం భూకంపం వచ్చినట్లుగా ఆధారాలు లభించాయి.
★ సర్పలేఖనం (హరప్పా లిపి గుర్తు) లభించింది.
★ ఒంటె అవశేషాలు, ఇటుకలతో నిర్మించిన సమాధుల ఆనవాళ్ళు లభించాయి.

### లోథాల్

★ ప్రదేశం : లోథాల్, అహ్మదాబాద్ జిల్లా (గుజరాత్).
★ నది : భోగోవో

★ ఈ నగరంను మినీ హరప్పా నాగరికత నగరం లేదా కాస్మో పాలిటన్ నగరం అని కూడా అంటారు.

★ ఇది హరప్పా నాగరికతలో ఏకైక సహజ ఓడరేవు (ట్రేడల్ పోర్ట్) గల నగరం.

★ కాల్చిన ఇటుకలతో కట్టిన ఓడల మరమ్మత్తు కేంద్రం, అగ్నిగుండాలు, రంగులు వేసిన జాడీలు లభించినవి..

★ ఇక్కడ యజ్ఞయాగాధులు నిర్వహించిన గుర్తులు లభ్యమైనవి.

★ ఇది పూసల తయారీకి ప్రసిద్ధి చెందిన నగరం (రెండు జాడీల నిండా 600 పూసలు లభించినవి).

★ పర్షియన్ గల్ఫ్ ముద్రిక లోథాల్లో లభించింది. ఇది విదేశీ వాణిజ్యం గురించి తెలుపుతుంది.

**ధోలవీర:**

★ ఈ ప్రాంతాన్ని కనుగొన్నవ్యక్తి - జె.పి.జోషి

★ త్రవ్వకాలు జరిపిన వ్యక్తి - ఆర్.ఎస్.బిస్త్

★ ప్రదేశం - ధోలవీర, కచ్ జిల్లా, గుజరాత్

★ క్రీడా ప్రాంగణం, ఎడ్లబండ్లు, జలాశయం.

**సింధు నాగరికత కాలం నాటి సమాజం**

**సింధు నాగరికత నిర్మాణాలలో ముఖ్యమైనవారు :**

1. మంగోలాయిడ్స్
2. ప్రోటో ఆస్ట్రలాయిడ్స్
3. మెడిటేరియన్స్
4. ఆల్ఫానాయిడ్స్

★ వీరిలో మెడిటేరియన్స్ ప్రధానమైనవారు.

★ సింధు ప్రజలలో ఎక్కువ భాగం

★ జాతి - ద్రావిడ జాతి

★ తెగ - మెడిటేరియన్స్

★ ఆచార్య భాష్యం ప్రకారం తొలుత ప్రోటో ఆస్ట్రలాయిడ్స్, తరువాత మెడిటేరియన్స్ వచ్చారు.

★ సింధు ప్రజలు ద్రావిడులు అని ఫాదర్ హీరాన్ ప్రతిపాదించాడు.

★ వీరి సమాజంలో అనేక వర్గాల వారు ఉండేవారు.

★ ఉదా: వ్యాపారులు, మతగురువులు, అధికారులు, పాలకులు, వ్యవసాయదారులు, ఇటుకల తయారీదారులు, టెర్రకోట బొమ్మల తయారీదారులు. అలా అనేక వృత్తుల ప్రజలు ఉండేవారు.

★ ఉన్నతస్థానం పొందిన వర్గం - తాపీమేస్త్రీలు

★ ఇక్కడ పక్షుల వేటకు ఉపయోగపడే చిన్న చిన్న మట్టి కుండలు, కోడిపందాల బొమ్మలు బయటపడ్డాయి.

★ ఒక స్త్రీ ఒక ఎద్దు ముందు నాట్యం చేయడాన్ని బట్టి ఈ విధానమే దేవదాసి విధానానికి దారితీసి ఉంటుందని దయారాం సహానీ / పేర్కొంటాడు.

★ పాత్రలపైన చెట్ల బొమ్మలు, వృత్తాలు వంటి కళ కనిపిస్తుంది.

★ తాయెత్తులు తయారు చేసేవారు.

★ స్వస్తిక్ అదృష్టానికి గుర్తుగా పరిగణింపబడేది. (ఇది సర్వాభివృద్ధికి చిహ్నం)

★ ఇది పూర్తిగా వర్గసమాజము కాదు అలాగే వర్ణ సమాజము అసలే కాదు.

★ స్త్రీకి సముచితమైన స్థానం ఉన్నట్లు చరిత్రకారుల అభిప్రాయం

★ వీరి సమాజం మాతృసామ్య వ్యవస్థను కలిగి ఉంది.

★ మాతృస్వామిక సామాజంగా ఉండేదని పేర్కొన్నది- సర్జాన్ మార్షల్

**సింధు పట్టణాల్లో పైన తెలిపిన సాదారణ లక్షణాలకు భిన్నంగా ఉన్న పట్టణాలు**

| | |
|---|---|
| **బన్వాలి (హర్యానా)** | వంకర టింకర రోడ్లు గల నగరం. భూగర్భ మురుగునీటి పారుదల లేని నగరం వృత్తాకారంలో నిర్మించబడిన నగరం. |
| **ధోలావీరా** | మూడు భాగాలు (ఎగువ, మధ్య, దిగువ) కలిగిని ఏకైక నగరం. |
| **చన్హుదారో** | పశ్చిమ వైపు పెద్ద భవనాలు (కోట) లేని నగరం. రక్షణ గోడలేని నగరం. |
| **లోథాల్** | వీధి వైపు వాకిళ్లు(ద్వారాలు)గృహాలు కలవు. |

**మతం**

★ వీరు ప్రధానంగా అమ్మతల్లిని పూజించేవారు.

★ హరప్పా ప్రజలు ప్రకృతిని పూజించేవారు, దేవాలయాలు ఉండేవి కావు హరప్పా ప్రజల మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆధారం - ముద్రికలు

★ ప్రకృతి దేవత, వ్యవసాయ దేవత, పునరుత్పత్తి దేవతలను పూజించేవారు.

★ అమ్మతల్లికి సంబంధిచిన ఆధారాలు హరప్పాలో బయటపడినాయి.

**అమ్మతల్లి కనిపిస్తున్న తీరు తెన్నులు :**

1. రావిచెట్టు మొదలు లో నగ్నంగా నిలబడి ఉండగా బలి ఇవ్వడానికి మేకను తీసుకొని వెళ్తుండడం.
2. చెట్టు కొమ్మల మధ్యలో త్రిశూలధారి అయిన దేవత బొమ్మ.

కాళిభంగన్ లో లభించిన ఒక స్థూపకార ముద్రపై స్త్రీ దేవత, పులి శరీరాకృతిని పొందినట్లుగా ఉంది.

సంతానం కొరకు మాతృదేవతలను పూజించేవారు.

**పశుపతి :**

★ సింధు ప్రజల పురుషదైవం పశుపతి (కొమ్ముల దేవుడు)

★ ఈ పశుపతికి సంబంధిచిన ఆధారాలు మొహంజదారోలో లభించాయి.

★ ఈ పశుపతి చుట్టూ నాలుగు జంతువులు కలవు : గేదె,ఏనుగు,పులి,ఖడ్గమృగం

★ ఈయన కాళ్ళదగ్గర రెండు జింకలు కలవు.

★ వీరు ప్రకృతి ఆరాధకులు.

★ కొమ్ముల దేవుడిని పశుపతిగా పేర్కొన్న చరిత్రకారుడు - సర్ జాన్ మార్షల్

★ సింధూ ప్రజలు కొలిచిన వృక్షం - రావిచెట్టు

★ సింధూ ప్రజలు కొలిచిన జంతువు 7 మూపురం ఉన్న ఎద్దు

★ సింధూ ప్రజలు కొలిచిన పక్షి - పావురం

★ సింధూ ప్రజలు ఆరాధించిన చిహ్నం - స్వస్తిక్ గుర్తు

**సింధు ప్రజల లిపి**

★ వీరి లిపి - బొమ్మల లిపి / చిత్రలిపి

★ వీరు కుడినుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి రాసేవారు. దీనిని బౌస్ట్రోఫెడాన్ అంటారు. దీనిని సర్పలిపి అని కూడా పిలుస్తారు.

★ ఈ లిపికి సంబంధించిన ఆధారం : ముదలపై చేప, పక్షి మొదలైన బొమ్మలచే లిఖించబడటం వలన దీనినే బొమ్మల లిపి అన్నారు.

**వేశధారణ - అలంకరణ**

★ స్త్రీ పురుషులిద్దరూ ఉత్తరీయం, అంతరీయం ధరించారు.

★ పత్తి, ఉన్నిని వస్త్రాలకు ఉపయోగించారు.

★ పురుషులకు తలమీద జుట్టు, మీసాలు తీసివేసి గడ్డం పెంచుకున్నారు.

★ స్త్రీలు నారదముడి, గొల్లభామముడి, విసనకర్ర జడ (ముడి) ధరించారు.

★ స్త్రీ పురుషులు ధరించిన ఆభరణాలు : ముక్కుకు చెవికి పోగులు కడియాలు.

**ఆర్థిక వ్యవస్థ**

★ వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం .

★ సింధూ నాగరిక ఆర్థిక వ్యవస్థ- మిగులు ఆర్థిక వ్యవస్థ .

★ భూగర్భ జలాలను సురక్షితంగా బావుల ద్వారా వాడిన మొదటి నాగరికత- సింధూ నాగరికత.

★ వీరు ఖరీఫ్, రబీ పంటలను పండించారు.

★ ఖరీఫ్ పంట : పత్తి, వరి, ఆవాలు, నువ్వులు.

★ రబీ పంట : గోధుమ, బార్లీ, పప్పుధాన్యాలు, నూనెగింజలు.

★ రబీ పంటలను ఎక్కువగా సింధూ, గుజరాత్ ప్రాంతాలలో పండించేవారు.

★ గోధుమలో రెండు రకాలు: పొడుగు, పొట్టి రకం గోధుమలను పండించారు.

★ ఇతర పంటలు : ఖర్జూరాలు, నువ్వులు, ప్రత్తి, బఠాణీలు, అపరాలు.

★ సింధూ ప్రజల నుంచి ప్రత్తిని దిగుమతి చేసుకున్న గ్రీకులు పిలిచిన పేరు : సిండాన్

★ ప్రపంచంలోని మొట్టమొదటి సారిగా పత్తిని సాగు చేసినది - సింధు ప్రజలు .

★ గ్రీకులు పత్తిని సిండాన్ అని పిలిచేవారు.

★ సింధూ ప్రాంతం నుండి దిగుమతి చేసుకున్న పత్తి బేళ్లు లభ్యమైన ప్రాంతం ఉమ్మా (మెసపుటోమియా నాగరికత).

- ★ ఆఫ్ఘనిస్తాన్ లో ఫోర్టుఘాయి వద్ద జనావాసంలో దున్నిన భూమి గుర్తులు లభించాయి.
- ★ వీరు తీపి పదార్థాల కోసం తేనెను ఉపయోగించేవారు.
- ★ వరి పొట్టు అవశేషాలు లోథాల్, రంగాపూర్ దగ్గర లభ్యమైనాయి.
- ★ బార్లీ పంట పండించినట్లు ఆధారాలు బయటపడిన నగరం - బన్వాలి.
- ★ వీరు రాతి కొడవలిని, చెక్క నాగలిని ఉపయోగించారు. వీరికి ఇనుము గురించి తెలియదు.
- ★ సింధు నదికి అడ్డుకట్టలు కట్టి కృతిమ నదుల్ని సృష్టించారు.
- ★ వృషభం, మేక, కోడి గొర్రె, పంది మొ॥ జంతువుల్ని మచ్చిక చేశారు.

**ధాన్యాగారము**

- ★ ఈ ధాన్యాగారాలకు సంబంధించిన ఆధారాలు మొహంజదారో, హరప్పాలలో లభ్యమయ్యాయి.
- ★ 50.7×40.5 మీటర్ల కొలతలతో అతిపెద్ద ధాన్యాగారము హరప్పాలో బయటపడింది.
- ★ వీటిని నేటి స్టేట్ వేర్ హౌజింగ్ కార్పోరేషన్ తో పోల్చవచ్చు.
- ★ హరప్పాలో రెండు వరుసలలో ఆరేసి (6×2) ధాన్యాగారాలు మొత్తంగా 12 ధాన్యాగారాలు బయటపడ్డాయి.

**స్నానవాటిక**

- ★ మహాస్నాన వాటికను పవిత్ర స్నానాలు ఆచరించే పుష్కరిణిగా పేర్కొన్న చరిత్రకారుడు డి.డి. కోశాంబి.
- ★ అతి పెద్ద స్నానవాటిక మొహంజదారోలో కనుగొనబడినది.
- ★ ప్రపంచలో స్నానఘటం కలిగి ఉన్న ఏకైక నాగరికత - సింధూనాగరికత
- ★ ఈ స్నానఘట్టానికి మురికినీరు బయటకు పోవడానికి నైరుతి మూలలో ఒక సన్నటి రంధ్రంను ఏర్పాటు చేశారు.

**పరిశ్రమలు**

- ★ గాజుల పరిశ్రమ : కాళీబంగన్, బాలాకోట్ * పూసల పరిశ్రమ : లోథాల్, చన్హుదారో * రాతి పరిశ్రమ : సుక్కూం

**కుండల పరిశ్రమ**

- ★ సింధూ నాగరికత వాసుల కుండలకు గల పేరు - Black Polished Ware Pottery
- ★ నల్లని బంకమట్టితో కుండలను తయారు చేసేవారు.
- ★ ఈ నాగరికత ప్రజలు కుండలపై చిత్రాలను నల్లటి రంగుతో చిత్రీకరించేవారు.
- ★ వ్యాపారం లేదా వాణిజ్యం
- ★ అంతర్గత వ్యాపారాన్ని ఎడ్ల బండి సహాయంతో నిర్వహించేవారు. ఎడ్ల బండ్లను 'ఎక్కా' అని పిలిచేవారు.
- ★ విదేశీ వ్యాపారాన్ని ఓడల సహాయంతో నిర్వహించేవారు.
- ★ నాటి అంతర్జాతీయ ఓడరేవులు: లోథాల్ ,బాలకోట్,సుర్కొటోడాలు
- ★ పర్షియన్ గల్ఫ్ ముద్రిక లోథాల్ లో లభ్యమైంది
- ★ పర్షియన్ గల్ఫ్ సింధు నాగరికత ముద్రికలు లభ్యమైన ప్రదేశం - సైలక
- ★ కొలత ప్రమాణాలు : వీరు తూనికలకు త్రాసును ఉపయోగించేవారు. కొలతలను దశాంశ పద్ధతి ఉపయోగించారు. వీరి కొలత ప్రమాణం - 16 (16=ఒక యూనిట్)
- ★ తూనికలకు ఆల్బస్టార్ అనే రాయిని ఉపయోగించారు.
- ★ వీరు ప్రధానంగా ఎగుమతి చేసే వస్తువులు : ఆహార ధాన్యాలు, పత్తి, ఏనుగు దంతాలు, ఆభరణాలు, పూసలు, రంగురాళ్ళు, మిరియాలు, దూదితో చేసిన వస్త్రాలు మొదలైనవి.
- ★ మెసపటోమియా, ఈజిప్టు దేశాలకు పై సరుకులను ఎగుమతి చేసేవారు.

**ఇతర లోహాల బొమ్మలు :**

- ★ వీరు ఎక్కువగా ఉపయోగించిన లోహం కాంస్యం
- ★ ప్రపంచంలో మొదటగా వెండిని వాడినది వీరే.
- ★ హరప్పా నాగరికత కళలలో చెప్పుకోదగిన 2 విగ్రహాలు లభించిన ప్రాంతం - మొహంజొదారో

**1. నాట్యగత్తె విగ్రహం :**

★ నిటారుగా నిలబడి ఎడమచేయి నడుముపై ఉంచిన భంగిమలో ఉంది.

★ కాళ్ళకు, చేతులకు కడియాలు ధరించినది.

**2. గడ్డం గల పురుషుని విగ్రహం: లభించిన ప్రదేశం – మొహంజొదారో**

★ ఎత్తు - 17 సెం.మీ

★ గడ్డం చెక్కిన తీరు (గడ్డం గల తీరు), భుజం చుట్టూ కప్పిన కందువ. ఈ రెండు లక్షణాలు మెసపటోమియాకు చెందినవి.

**వివిధ జంతువుల అవశేషాలు లభించిన ప్రదేశాలు**

| ప్రాంతం | అవశేషాలు |
|---|---|
| లోథాల్ | టెర్రాకోట గుర్రపు బొమ్మ |
| అమ్రి | ఖడ్గమృగం |
| కాళీభంగన్ | ఒంటె |
| గుజరాత్ | ఏనుగు |

★ నోట్ : వీరికి తెలియని జంతువు గుర్రం, సింహం కాగా తెలియని పంట చెరకు.

★ ప్రపంచం మొత్తం మీద మొట్టమొదటగా వెండి లోహాన్ని ఉపయోగించినది - సింధు ప్రజలు

★ భారతదేశంలో సింధు నాగరిక ప్రాంతాలు ఎక్కువగా గల రాష్ట్రం – గుజరాత్

| క సం | ప్రదేశం | సంవత్సరం | నది | కనుగొన్నవ్యక్తి | రాష్ట్రం | జిల్లా | దేశం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | హరప్పా | 1921 | రావినదికిఎడమగట్టున | దయారాంసాహ్నిఎమ్.ఎస్.వాట్స్ | పశ్చిమపంజాబ్ | మాంట్ గోమరి | పాకిస్థాన్ |
| 2 | మొహంజదారో | 1922-23 | సింధూనదికికుడిగట్టున | ఆర్.డి. బెనర్జీ | సింధు | లార్ఖానా | పాకిస్థాన్ |
| 3 | చన్హుదారో | 1931-35 | సింధూనదికి ఎడమగట్టున | ఎస్.సి.మజుందార్, జె.ఎమ్.కాసల్ | సింధు | - | పాకిస్థాన్ |
| 4 | లోథాల్ | 1954 | గల్ఫ్ఆఫ్కాంబే (బోగవా) | ఎస్.ఆర్.రావు, ఎమ్.ఎస్.వాట్స్ | గుజరాత్ | అహ్మదాబాద్ | ఇండియా |
| 5 | కాలీభంగన్ | 1953-61 | ఘగ్గర్ | డాక్టర్ఘోష్, బి.కె. థాపర్, బి.బి.లాల్ | ఉత్తరరాజస్థాన్ | గంగానగర్ | ఇండియా |
| 6 | బనవాలీ | 1973-74 | సరస్వతి నది | ఆర్.ఎస్.బిస్త్ | హర్యానా | హిస్సార్ | ఇండియా |
| 7 | సుర్కటోడ | 1964 | రాణా ఆఫ్ కచ్ | జె.పి.జోషి | గుజరాత్ | కచ్ | ఇండియా |
| 8 | రోపార్ | 1953-56 | సట్లెజ్ | వై.డి.శర్మ | పశ్చిమపంజాబ్ | - | ఇండియా |
| 9 | అలంఘిపూర్ | 1931 | యమున | బి.బి.లాల్ | ఉత్తరప్రదేశ్ | మీరట్ | ఇండియా |
| 10 | రంగాపూర్ | 1931 | బాదర్ | ఎమ్.ఎస్.వాట్స్, ఆరెల్స్టెయిన్ | గుజరాత్ | అహ్మదాబాద్ | ఇండియా |
| 11 | కొట్ డీజి | 1955-57 | సింధూనదికి ఎడమగట్టున | గురే, ఫజల్ | అహ్మదాబాద్ | సింధు | పాకిస్థాన్ |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 12 | సుక్కాజెందార్ | 1927-62 | రాణా ఆఫ్ కచ్ | సర్ఆరెల్స్టెయిన్, జార్జేల్స్ | బెలుచిస్థాన్ | - | పాకిస్థాన్-ఇరాన్ |
| 13 | ధోలవీరా | 1991-1992 | - | జే.పి.జోషి, ఆర్.ఎస్.బిస్త్ | గుజరాత్ | కచ్ | ఇండియా |
| 14 | గన్వరివాలా | 1994 | - | రఫిక్మొగల్ | - | - | పాకిస్థాన్ |
| 15 | రాఖిగర్హి | 1994 | ఘగ్గర్ | రఫిక్మొగల్ | హర్యానా | - | ఇండియా |
| 16 | దైమాబాద్ | - | - | - | మహారాష్ట్ర | - | ఇండియా |
| 17 | రోనవా | 1953 | సట్లెజ్ | - | పంజాబ్ | - | ఇండియా |
| 18 | బాలాథల్ | - | - | - | రాజస్థాన్ | - | ఇండియా |
| 19 | అమ్రి | 1929 | సింధునదికికుడివైపు | డాక్టర్ఎ.సి. ముజుందార్, జె.ఎమ్.కాసల్ | సింధు | - | పాకిస్థాన్ |
| 20 | బాలాకోట్ | 1963-79 | అరేబియాసముద్రతీరము | జార్జ్ఎఫ్.డేలే | కరాచీ | - | పాకిస్థాన్ |

**3**

**CHAPTER**

# వేద నాగరికత

- ★ ఆర్య అనే పదానికి శ్రేష్టుడు అని అర్ధం. కాలక్రమంలో గౌరవనీయ అనే అర్ధంలో వాడబడింది.
- ★ ఆర్య అనే పదం ఒక జాతి సమూహాన్ని సూచించే పదంగా కూడా ఉపయోగిస్తారు.
- ★ కైబర్, బోలాన్ కనుమల గుండా ఆర్యులు భారతదేశంలోకి ప్రవేశించారు.
- ★ వీరు ప్రాథమికంగా పశుపోషకులు. పచ్చిక బయళ్లను అన్వేషిస్తూ సప్తసింధూ ప్రాంతంలో స్థిరపడ్డారు.
- ★ వీరు భారతదేశానికి వలస వచ్చారని తెలియజేస్తున్న శాసనాలు : కస్సెట్ ,మిటాని, బోగజ్కోయి
- ★ అయితే వీరి జన్మస్థలం పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై చర్చను మొదట 1786 లో సర్ విలియం జోన్స్ ప్రారంభించారు.
- ★ ఆర్య అనే పదం తొలిసారి ప్రస్తావించిన వేదం - ఋగ్వేదం
- ★ ఈ పదం ఋగ్వేదంలో 31 సార్లు ప్రస్తావించబడింది.
- ★ ఆర్యుల భాషా కుటుంబం - ఇండో యూరోపియన్ భాషా కుటుంబం
- ★ ఆర్య నాగరికతా యుగం - అయో (ఇనుప) యుగం

**ఆర్యులు :**

- ★ సంస్కృత భాషను మాట్లాడిన తొలి ప్రజలు.
- ★ వేదాలను సంకలనం చేసినవారు.
- ★ ఇనుమును భారతదేశంలో మొదటగా ఉపయోగించినది – ఆర్యులు .
- ★ గుర్రంను తమ అవసరాలకు కొరకు ఉపయోగించుకున్న మొదటివారు.

**ఆర్యుల స్వదేశీయులు అనే వాదానికి ఆధారం :**

- ★ రుగ్వేదమండలి భౌగోళిక విజ్ఞానం సప్తసింధు ప్రాంతానికి పరిమితమగుట.
- ★ ఆర్యులు,వారి దాస దాస్యుల మధ్య వైరం కేవలం మతపరమైనది మాత్రమే.
- ★ సంస్కృతానికి, ఇండో యూరోపియన్ భాషల మధ్య గల సంబంధం ఆర్యుల వలసను నిరూపించలేవు.
- ★ ఈ వాదాన్ని బలపరచినవారు : ఎసి దాస్ ,బి.యస్. త్రివేది,ఎల్.డి కలా

**ఆర్యుల విదేశీయులు అనే వాదానికి ఆధారం:**

- ★ హరప్పా శిథిలాలపై ఆర్య నాగరికత నిర్మించబడటం.
- ★ ఇరాక్ లోని కస్సెట్ మిటానీ, భోగజ్కోయి శాసనాలు.
- ★ శీతల ప్రాంతం వారు కాబట్టి వీరు అగ్నికి ప్రాధాన్యత ఇచ్చారని తిలక్ అభిప్రాయం.
- ★ ఆర్య అనే పదం జాతిని కాకుండా భాషను తెలుపుతుందని మాక్స్ ముల్లర్ తెలిపారు.
- ★ యూరప్ అధికంగా లభించిన బీకరు ఆకారపు మట్టి పాత్రల ఆధారంగా సర్ లియోనార్డ్ ఆర్యులు ఉత్తర ఐరోపావాసులని సిద్ధాంతీకరించాడు.
- ★ పిలిప్పో శాసెట్టి(ఇటలీ) సంస్కృతం-గ్రీక్- లాటిన్ - నెలిటిక్ వంటి ఇండో యూరప్ భాషలకు సన్నిహిత సంబంధముందని నిరూపించాడు.
- ★ పెంకా ప్రకారం ఆర్యులు జర్మనీ నుండి వచ్చారు.
- ★ బాలగంగాధర్ తిలక్ ది ఆర్కిటెక్ హోమ్ ఆఫ్ ఇన్డి వేదాస్ అనే గ్రంథంలో ఆర్యులు ఉత్తర ధృవం నుంచి వచ్చారని పేర్కొన్నాడు.
- ★ స్వామి దయానంద సరస్వతి ఆర్య సమాజ్ అనే సమాజాన్ని స్థాపించాడు, వేదాల ఆధిక్యత అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.
- ★ జర్మనీ దేశానికి చెందిన మాక్స్ ముల్లర్ ఇండాలిజిస్ట్. ఇతను వేదాలను ఇంగ్లీష్ లోకి అనువాదం చేశాడు.

**ఆర్యుల జన్మస్థానం:**

| ప్రాంతం | చరిత్రకారుడు |
|---|---|
| 1) మధ్య ఆసియా | మాక్స్ ముల్లర్, రోడ్స్, లాసెన్, కీత్ |
| 2) సప్తసింధు | ఎ.సి.దాస్ (అంబికా చరణ్ దాస్) |
| 3) ఆర్కిటిక్ ప్రాంతం | బాలగంగాధర్ తిలక్ |
| 4) టిబెట్ | దయానంద సరస్వతి |
| 5) మధ్యభారతదేశం | రాజ్బాలిపాండే |
| 6) హంగేరి మైదానం | గైల్స్, బ్రౌన్, డెన్స్టీన్ |

★ భారతదేశం చేరుకున్న ఆర్య గుంపు మొదట చేరుకున్న ప్రాంతం — అనటోలియా

★ అనటోలియాలో స్థిరపడిన ఆర్య తెగ - హిటైట్లు

★ భారతదేశం చేరుకున్న తెగ - ఇండో ఆర్యన్ లు

★ హిటైట్ భాషకు, ఆర్య భాషకు సామ్యాన్ని చూపుతున్న ఉదాహరణ : ఖట్టి - క్షత్రియ

★ భారత్ లోకి ప్రవేశించిన మొదటి ఇండో ఆర్య తెగ - భరత

★ అగ్నికి ఆహుతి అయిపోయినట్లు ఋగ్వేదంలో ప్రస్తావించబడిన 'నార్మి' అనే ప్రాంతమే మొహంజోదారో,

**ఆర్యుల చరిత్ర — ఆధారాలు :**

★ ఆర్యులు నిరక్షరాస్యులు. వీరి భాష సంస్కృతం. క్రీ.పూ. 7వ శతాబ్దం తర్వాత అక్షరాస్యులయ్యారు.

★ ఆర్యుల చరిత్ర సంస్కృతి తెలుసుకొనుటకు వేద సాహిత్యం ఉపయోగపడుతుంది.

★ వేదాలు విడ్ అనే పదం నుంచి ఏర్పడ్డాయి. విద్ అనగా తెలుసుకోవడం (జ్ఞానం).

★ వేదము అనేది సంస్కృత భాష పదము.

★ వేదాలు కర్మ భావనకు ప్రాముఖ్యతనిచ్చాయి.

★ వేదాలు అపరుశ్రేయాలు అంటారు. అనగా అవి మానవుడు చెప్పినవి కావు.

★ వీటిని సంకలనం చేసింది ఆర్యులు

★ వేదాలను శుతులు అంటారు.

**వేదసాహిత్యం అనగా :** వేదాలు, వేదాంగాలు, ఉపవేదాలు, ఉపనిషత్తులు, బ్రాహ్మణాలు, పురాణాలు, అరణ్యకాలు, ఇతిహాసాలు, సంహితములు

**వేదాలు –4:**

1. ఋగ్వేదం 2. యజుర్వేదం 3. సామవేదం 4. అధర్వణ వేదం

★ మొదటి 3 వేదాలను (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం) కలిపి త్రయి అనే వారు, ఇవి ఆర్యులకు చెందినవి.

★ వేదత్రయి — వేదము మూడింటిని ప్రతిపాదిస్తుంది: 1. బ్రహ్మ 2. ఆత్మ 3. బ్రహ్మ ఆత్మల ఏకత్వం

★ 4వ వేదమైన అధర్వణ వేదమును అనార్యుల గ్రంథంగా పేర్కొన్నారు.

★ వేదములలోని భాగములను మండలములు అంటారు.

★ వేదాలలో దేవతల సంఖ్య — 33

**వేదాలలోని పురోహితులను పిలిచే విధానం**

1. ఋగ్వేదం - హోత్రి (ఋగ్వేదంలోని స్తోత్రాలను పటించేవాడు)
2. యజుర్వేదం - అధ్వర్యూ (యజుర్వేదంలోని యజ్ఞ యాగాలు, కర్మకాండలను నిర్వర్తించువాడు)
3. సామవేదం - ఉద్గాత్రి (సామవేదంలోని మంత్రాలను పటించేవాడు)
4. అధర్వణ వేదం - బ్రహ్మ (అధర్వణవేదంలోని మంత్రాలను పటించేవాడు)

**ఋగ్వేదం:**

★ ప్రపంచంలో ప్రాచీన సాహిత్యం.

★ ఋగ్వేదం ను దశతమి అని పిలుస్తారు.

★ ఋగ్వేదం ఆర్య దేవతలను స్తుతించే శ్లోక సముదాయం.

★ ఋగ్వేదంలో: మండలాలు - 10

★ శ్లోకాలు - 1028 (మొదట 1017, తర్వాత 11 కలిపారు)

**దీని రచనలో పాల్గొన్నవారు:**

★ భరద్వాజ * వశిష్ఠ * విశ్వామిత్ర * వాసుదేవ

★ ఆత్రేయ (గ్రితసమద, అత్రి) వీటిని సంకలనం చేసింది పైలవుడు.

★ ప్రపంచంలో మొదటి గ్రంథం - ఋగ్వేదం

★ దీనిని ముద్రణ ప్రతిగా మొదట తీసుకొచ్చింది మాక్స్ ముల్లర్ (ఫాదర్ ఆఫ్ కంపారిటివ్ ఫిలాసఫీ)

★ ఇతను ఋగ్వేదం క్రీ.పూ.1500-1000 మధ్యకాలానికి చెందినదిగా పేర్కొన్నాడు.

★ ఋగ్వేదంలోని మంత్రాలకు, శ్లోకాలకు గల పేరు - ఋక్కులు

★ ఋగ్వేద ఋక్కులు (శ్లోకాలు) పఠించేవారిని హెూత్రి అంటారు.

★ ఈ వేదంలో ప్రకృతి శక్తుల ఆరాధన కనిపిస్తుంది.

★ జూదం ఆడకూడదని అనేక శ్లోకాలలో కనిపిస్తుంది.

★ రుగ్వేదంలో అత్యధిక సార్లు ఉపయోగించబడిన పదాలు

★ ఓం -1028,అశ్వ-315,జన -275,గోవు -176,విష్ -171,గణ -46,సభ -8,వైశ్య – 2,యమున – 3,సమితి -9,బ్రాహ్మణ -14,విధాత -122,శూద్ర-ఒకసారి,గంగ –ఒకసారి,సముద్ర -ఒకసారి

★ ఋగ్వేదంలోని 1028 శ్లోకాలలో :ఇంద్రుడు వర్ణన గురించి 250 శ్లోకాలు,అగ్నిదేవుడి వర్ణన గురించి 200 శ్లోకాలు కలవు

★ ఋగ్వేదంలో ప్రస్తావించిన నదుల సంఖ్య – 21.

★ ఋగ్వేదంలో ప్రస్తావించబడిన పవిత్ర నది - సరస్వతి

★ ఋగ్వేదంలోని నదులు : గోమతి, సింధూ, విపాస, వితస్త, శతుద్రి, అసిక్ని, పరూష్ని, యమునా

★ 2 నుంచి 7 మండలాలు మొదట రచించబడ్డాయి.

★ 1 మరియు 10 వ మండలాలు చివరగా వ్రాయబడ్డాయి.

★ 2 నుంచి 8 వరకు మండలాలను ఫ్యామిలీ బుక్స్ గా వ్యవహరిస్తారు.

★ 3వ మండలంలో సౌర దేవత సావిత్రిని ఉద్దేశించిన గాయత్రీమంత్రం కలదు. (విశ్వామిత్రుడు ప్రవచించెను)

★ 7వ మండలంలో దశరాజగణ గురించి ఉంది.

★ 9వ మండలంలో సోమదేవుని ప్రార్థన కలదు. సోమపానీయం గురించి ఈ మండలంలో ఉంటుంది.

★ 10వ మండలంలో విశ్వజననం, వర్ణ వ్యవస్థను తెలిపే పురుష సూక్తం కలదు.

**ఋగ్వేదంలో తెలుపబడిన ఇతర అంశాలు :**

★ కుల వ్యవస్థను తెలిపే అత్యంత ప్రాచీన ఆధారం - పురుష సూక్తం

★ శూద్రుల ప్రస్తావన ఇందులో కలదు.

★ ఋగ్వేదంలో అధికంగా ప్రాధాన్యత పొందిన జంతువు – గోవు

★ అత్యంత ప్రధాన దైవం - ఇంద్రుడు

★ ఋగ్వేదం ప్రస్తావించిన స్త్రీ దేవతలు అదితి ఉషస్

★ ఋగ్వేదానికి వ్యాఖ్యానం రాసినది- సాయనుడు

★ యజ్ఞయాగాదులు, కర్మకాండల గురించి తెలుపుతుంది.

★ ధ్వని తరంగాల ప్రసారం గురించి తెలుపుతుంది.

★ పర్యావరణ సంబంధిత విషయాలను వివరించింది.

★ మేఘాల ద్వారా వర్షాలు కురిసే విధానం తెలుపబడింది.

★ శస్త్రచికిత్స, రేఖాగణిత విషయాలను తెలిపింది.

★ ఋగ్వేదాన్ని పోలిన గ్రంథం - జెండ్ అవెస్తా

**యజుర్వేదం**

★ యజుర్, వేదం అనే రెండు పదాల కలయిక వల్ల యజుర్వేదం ఏర్పడింది.

★ యజ్ అనగా - ఆరాధించడం, పూజించడం

★ యజుర్వేదంలో : శ్లోకాలు - 1984,మండలాలు - 40,మంత్రాల మొత్తం - 2000 ఉన్నాయి.

★ ఇది పద్య, గద్య రూపాల్లో ఉంటుంది.

★ ఈ వేదాన్ని సంకలనం చేసింది - వైశం పాయనుడు

★ ఇది యజ్ఞయాగాది క్రతువులు, కర్మకాండల గురించి తెలుపుతుంది.

★ రాజసూయ, వాజపేయ యాగాల గురించి మొదటగా పేర్కొన్న వేదం- యజుర్వేదం

★ దీనిలో రెండు రకాలు : శుక్ల యజుర్వేదం,కృష్ణ యజుర్వేదం

★ శుక్ల పక్ష యజుర్వేదానికి వాజపనేయ సంహిత అని.

★ కృష్ణ పక్ష యజుర్వేదానికి తైత్తరీయ సంహిత అని పేర్లు.

★ యజుర్వేదం పఠించేవారిని అధ్వర్యు (బలి ఇచ్చేవాడు) అని పిలుస్తారు.

★ యజ్ఞాలు ఏ విధంగా జరగాలో ఈ వేదములోని మంత్రాల నుండి తెలుస్తుంది.